TRC
TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**22.03.2014**
**హైద్రాబాద్**

## టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **22.03.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"టిఆర్‌సి-చర్చ - ప్రజా గాయకులు జయరాజు తో ముఖాముఖి"** అనే అంశంపై 114వ చర్చా కార్యక్రమం జరిగింది.

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు, మూడు తరాల పోరాట ఫలితంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఈ ఉద్యమంలో మమేకమై ప్రజల బాధల్ని, కష్టాలను, అభిప్రాయాలను, ఆలోచనలను తన పాటగా రాసిన రచయిత తన గొంతుతో లక్షలాదిమందికి ఉద్యమ చైతన్యాన్నిచ్చిన ప్రజా గాయకులు శ్రీ జయరాజు గారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన ఈ సందర్భంలో ఈ పోరాట విశేషాలను, ఆయన పాటల నేపథ్యాన్ని, ఆయన జీవిత ప్రయాణ విశేషాలను, భవిష్యత్ తెలంగాణపై జయరాజు మనసులోని అంతరంగాలను టిఆర్‌సి-చర్చ సందర్భంగా వివరించారు.

తెలంగాణలో పుట్టిన మానుకోట బిడ్డని. చిన్నప్పటినుంచే విప్లవ రాజకీయాలవైపు ప్రయాణించిన వ్యక్తిని. మా తండ్రి దొర దగ్గర జీతానికి ఉండేవాడిని. ఆరోజు ఆకలి ప్రధాన సమస్య. తిమడి దొరకడం సమస్యగా బ్రతికినాం. ఆ సమయంలో తిండన్నా దొరుకుతుందని ప్రభుత్వ హాస్టల్‌లో చేర్పించారుఈ జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం మొదలయ్యింది. ఈ క్రమంలో విద్యార్థి సంఘంలో చేరాను. పోలీసులు అరెస్టు చేశారు. స్కూల్‌లో సస్పెండ్ చేశారు. నా తండ్రి ఎస్సై కాళ్ళమీద పడి ఎగ్జామ్ వ్రాయడానికి అనుమతి సాధించారు. బైపిసి తీసుకుని డాక్టర్ అవుదామని అనుకున్నాను. కానీ మా ముందు ఒక వరవరరావు, ఒక బాలగోపాల్ కన్పిస్తుంటారు. అప్పుడు ఓ చదువు కున్నవాళ్ళు ఇటువైపు నడవాలి అనుకున్న. పాటలను వ్రాస్తూ, పాడుతూ తెలంగాణలో దొరల దౌర్జన్యంపై పాట వ్రాస్తూ నెత్తురు పారందెన్నడో, నా తెలంగాణ పల్లెల్లో, నేలకు రాలందెన్నడో నా తెలంగాణ పల్లెల్లో అనే పాట వ్రాస్తూ, 'మిణుగురు మెరిసిన నేరమే నాతెలంగాన పల్లెల్లో మీసం మొలిచిన నేరమే నా తెలంగాణ పల్లెల్లో' అని వ్రాశాను. ఇ విధంగా ప్రజలకోసం పనిచేస్తూ ప్రజలకొర్కై పోరాడుతున్న వాళ్ళను గూర్చి 'ఎవ్వరో ఆ బిడ్డలు' అనే పాటను వ్రాసాను. సింగరేణి కార్మికుల కష్టాలను గూర్చి స్పందించి అన్న రాజన్నో అన్న రాజన్న అనే పాట వ్రాసాను. ఇట్లా నా పాట ప్రజల కష్టాలలో పాలుపంచుకుంది. ఆ కష్టాలను సమాజానికి అందించాను. తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తుంటె పార్టీ సస్పెండ్ చేసింది. అయినా బాధపడలే. తల్లిలాంటి పార్టీ నన్ను దూరం చేస్తే ఏం చెయ్యాలి? అయినా తెలంగాణ ఉద్యమంలొ మమేకమయ్యాం. ఐదుగురు ఎస్సైలు గొంతును పగులగొట్టారు. గొంతు పాడైపోయింది. ఆ తర్వాత వానమ్మా వానమ్మా..వానమ్మో...ఒక్క సారన్నా ఒచ్చి పోవే వానమ్మా అని రైతుల కష్టాలను పాటగా మార్చాను. ఆలా పాటలు పాడుతూ ఉంటే క్యాన్సర్ ఆపరేషన్ జరిగి చాలా కుట్లు పడ్డాయి. పచ్చి పేగులతో శరీరం సహకరించకుండా ఉమది. ఆ సమయంలొ గద్దరన్న, నేను ఆదిలాబాద్ సభలో పాట పాడుతున్నాం. ఆ సమయంలో వేదికమీదంతా రక్తం మడుగయ్యింది.

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

ఇట్లా ఆరోగ్య సమస్యల్లోకూడా పాటను మరువలేదు. దూరం కాలేదు. ఆ తర్వాత బతుకమ్మను బతుకలెనమ్మను...తెలంగాణవ్వను బువ్వలేనవ్వను....బతికి చెడ్డా బాధ నాకున్నది... రాష్ట్రమొస్తే చూడాలన్న ఆశున్నదీ.... ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడ్డాం. ఈ క్రమంలో ఒక స్నేహితుడి పెళ్ళి. ఉద్యమంలో ఉన్నవాళ్ళకు పిల్లనివ్వరు. ఈ సమయంలో ఆదర్శ వివాహం చేసుకుంటున్న వాళ్ళకోసం చెలి నీ కన్నులలో వెన్నెల కురియాలి... చెలి నీ కన్నులలో పున్నమి విరియాలి అనె పాటను వ్రాసాను. ఆ తర్వాత అమ్మమీద స్నేహితుల మీద, నా చదువు కోసం కష్టపడి నాకు తోడుగా నిలచిన భార్యమీద, అక్షరాలు దిద్దుతున్న పిల్లల మీద అనేక పాటలు వ్రాశాను.

ఏది ఏమైనా తెలంగాణ సాధించాం. రేపటి తెలంగాణలో ఈ కష్టాలు లేని తెలంగాన, ప్రజలు కోరుకుంటున్న తెలంగాణ సాధించుకోవాలి. భవిష్యత్ తెలంగాణ నిర్మాణం ప్రజల భాగస్వామ్యంతో జరగాలి అని కోరుకుంటున్నాను అని జయరాజ్‌గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రొ.. కళ్యాణ్ చక్రవర్తి, దినేష్ కుమార్, బోనాల ప్రకాష్, టిఆర్‌సి ఛైర్మన్ ఎమ్. వేదకుమార్, కొమ్మిడి నర్సింహారెడ్డి, పిట్టల శ్రీశైలం, మద్దిలేటి, గోపాల్ ఎర్రమళ్ళ రాములు, పూజారి నర్సింగరావు తదితరులు వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**తెలంగాణ రిసోర్స్ సెంటర్**